క్లుప్తంగా

ఎంఈవోలకు ఘనంగా సన్మానం



కామారెడ్డి టౌన్ : జిల్లాలో నూతనంగా నియమితులైన మండల విద్యాశాఖ అధికారులు 25 మందిని సోమవారం జిల్లా కేంద్రంలోని యోగా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీఈవో రాజు, అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నీల లింగం తదితరులున్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి..



భిక్కనూరు : రాష్ట్రప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్‌ను జంగంపల్లి ప్రజాప్రతినిధులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌గౌడ్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు అత్తెల్లి శ్రీనివాస్, చెన్నప్పగారి మోహన్‌రెడ్డి, కమ్మరి ప్రవీన్, సుమన్, సౌత్‌క్యాంపస్ అధ్యాపకులు యాలాద్రి, పోతన్న పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి, అయ్యవారిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈవో రాజు గంగారెడ్డి, నోడల్ అధికారి శ్రీనాథ్, కాంప్లెక్స్ హెచ్ఎం ప్రసూనదేవి సోమవారం తనిఖీలు చేశారు. విద్యార్థులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రాక్టీస్ టెస్ట్ సెకండ్ పరీక్షను పరిశీలించారు.

సేవలు అభినందనీయం..



భిక్కనూరు : పట్టణాల్లో మాదిరిగా పల్లెల్లో ముత్తూట్ మనీ లిమిటెడ్ సేవలు అభినందనీయమని భిక్కనూరు మాజీ సర్పంచ్ తున్కి వేణు అన్నారు. సోమవారం భిక్కనూరు మండల కేంద్రంలో ముత్తూట్ మినీ లిమిటెడ్‌ను ఆయన ప్రారంభించారు. ముత్తూట్ మనీ లిమిటెడ్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ తమ సంస్థలో బంగారంపై అత్యధికంగా రుణం ఇస్తామన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపాలి



భిక్కనూరు : సమాజంలో అంటరానితనాన్ని రూపు మాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని భిక్కనూరు ఆర్ఐ బాలయ్య అన్నారు. సోమవారం భిక్కనూరు మండలంలో లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమలత, గ్రామస్తులు కత్తుల శంకర్, రాచంద్రం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



కామారెడ్డి టౌన్ : రాష్ట్రం అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగిస్తుందని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడారు. రాష్ట్రంలో చాలాకాలంగా అసైన్డ్ భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ రైతులకు పట్టా భూముల హక్కుల పత్రాలను ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాథోడ్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులున్నారు.

విద్యాప్రమాణాలు పెంచాలి



మాచారెడ్డి(కామారెడ్డి) : ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచే విధంగా బోధన చేయాలని ఎంఈవో దేవేందర్ రావు సూచించారు. సోమవారం మండలంలోని అక్కాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్ మెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు.

రుణమాఫీ కోసం రైతుల ఆందోళన

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. జిల్లాలోని పలుచోట్ల నిర్వహించిన మహాజన సభల్లో రైతులు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల రహదారులపై రాస్తారోకోలు నిర్వహించారు. నాయకులు, అధికారులు స్పందించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్



మల్లూర్‌లోని సొసైటీ మహాజన సభలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు



రామేశ్వర్‌పల్లిలో మాట్లాడుతున్న భూంరెడ్డి



పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న చైర్మన్ హనుమంత్



పద్మాజీవాడిలో మాట్లాడుతున్న గంగాధర్

అందుబాటులో శనగ విత్తనాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని నాలుగు సింగిల్ విండో కార్యాలయాల్లో శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రజాపతి తెలిపారు. 25 కిలోల బస్తా '2250 చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు. దీనిపై ఎలాంటి రాయితీ లేదని, అవసరం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విరాళం

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన మాదిగ కుల సంక్షేమ సంఘం తరుపున రూ.11,116 విరాళాన్ని వీడీసీ సభ్యులకు అందజేశారు.

వెంకటసాయి పాఠశాలలో దసరా ఉత్సవాలు



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి క్రాస్ రోడ్డు వద్ద వెంకటసాయి పాఠశాలలో సోమవారం దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి వద్ద బతుకమ్మలను పేర్చి పాఠశాలకు తీసుకుని వచ్చారు. బతుకమ్మ పాటలకు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

బీకేఎస్ మండలాధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్



దోమకొండ : భారతీయ కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన కొండ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా పోగుల గోవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా మామిడి రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎండపల్లి గంగారాం, విద్యుత్ విభాగానికి పోగులు సిద్ధ రాములు, రెవెన్యూ విభాగానికి పందిరి రాం రెడ్డి, ఇన్సూరెన్స్ విభాగానికి పబ్బతి లింబారెడ్డి, సీడ్స్ విభాగానికి రాజశేఖర్ ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి ఎంపిక



ఫుట్‌బాల్‌టోర్నీకి ఎంపికైన రామారెడ్డి క్రీడాకారులు



రెజ్లింగ్ టోర్నీకి ఎంపికైన క్రీడాకారులు

రామారెడ్డి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో ఈనెల 28న జరిగిన అండర్- 17 బాలికల ఫుట్‌బాల్ టోర్నీలో జెడ్పీహెచ్ఎస్ రామారెడ్డికి చెందిన ఇద్దరు క్రీడాకారులు భార్గవ్ రాజ్, నవీన్, బాలికల విభాగంలో తేజశ్రీ, రజిని, లతిక వైష్ణవి రాష్ట్ర స్థాయి టోర్నీకి ఎంపికైనట్లుగా హెచ్ఎం వీరన్న సోమవారం తెలిపారు.

రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన శివ

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి శివ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది సోమవారం తెలిపారు. ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ఎల్లారెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థి శివ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు వారు తెలిపారు.



వాలీబాల్ టోర్నీకి ఎంపికైన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు

వాలీబాల్ టోర్నీకి ఎంపిక

భిక్కనూరు: ఎస్జీఎఫ్ అండర్ -14 వాలీబాల్ విభాగంలో భిక్కనూరు విజ్ఞాన్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఎండి ముస్తకిన్, రిత్విక్‌లు అండ్ 14 వాలిబాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. :పతిభ

ఇన్సూరెన్స్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్‌కు సన్మానం



భిక్కనూరు : పదవీ విరమణ పొందిన యునైటెడ్ ఇండియా ఇన్‌స్రూ బీహెచ్ఈఎల్ అసిస్టెంట్ మేనేజర్ మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన ముద్దసాని రమేశ్‌ను సోమవారం భిక్కనూరు మండల నేతలు సన్మానించారు. రమేశ్ ఎక్కడ ఉద్యోగం చేసినా భిక్కనూరు మండల వాసులకు అవసరమైన సేవలను అందజేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీంరెడ్డి, నాయకుడు అంకం రాజు తదితరులున్నారు.

నేటి నుంచి రేషన్ బియ్యం పంపిణీ

కామారెడ్డి రూరల్ : రేషన్ బియ్యం పంపిణీ అక్టోబర్ 1వ తేది నుంచి ప్రారంభం కానుంది. ఒక్కో యూనిట్‌కు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయనున్నారు. అంత్యోదయ కార్డులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డులకు 10 కిలోల చొప్పున అందిస్తారు. అయితే ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ



బాన్సువాడ రూరల్:బాన్సువాడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న కిరణ్మయి జన్మదినం సందర్భంగా ఆమెను సోమవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, యువకులు శుభాకాంక్షలు తెలిపారు.

చీనూర్‌లో బతుకమ్మ సంబురాలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. టీచర్లు, విద్యార్థులు ఆడిపాడారు.

ఘనంగా వరల్డ్ హార్ట్ డే



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ మహిళ గురుకుల కళాశాలలో సోమవారం జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ హార్ట్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ మనకు ఎదురవుతున్న ఒత్తిడిని అధిగమించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకురాలు వనజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి ఉన్నత పాఠశాలలో సోమవారం కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు తెలిపారు. పాఠశాలకు చెందిన 154 మంది విద్యార్థులకు చికిత్స చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమేశ్, హెచ్ఎం శేషయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజనర్సింహారెడ్డి, కార్యదర్శి హరి, సభ్యులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 1980-82 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు సోమవారం టై, బెల్టులను అందించారు.

పాఠశాలలోని 1 నుంచి 5వ తరగతి విద్యార్థులందరికీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 1980-82 బ్యాచ్ విద్యార్థులు టై, బెల్టులను అందించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవులు, రాజశేఖర్, మూర్తి, విశ్వనాథం తదితరులున్నారు.



టై, బెల్టులు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న రంగారావు

కామారెడ్డి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి రంగారావు డిమాండ్ చేశారు. బీకేఎస్ జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 5వ తేదీన రాష్ట్రస్థాయి రైతు మహాసభ జిల్లా కేంద్రంలో నిర్వహించబోతున్నామన్నారు. ఈ సమావేశంలో కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ కమిటీని ఎన్నుకుంటామన్నారు. బీకేఎస్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పైడి విఠల్‌రెడ్డి, కార్యదర్శిగా ఆర్ల శంకర్‌రావు, ఉపాధ్యక్షుడిగా సాయిరెడ్డి, రాజేశం, సహాయ కార్యదర్శులుగా రమణారెడ్డి, లక్ష్మారెడ్డి, భైరవరెడ్డి, లింగం, హనుమండ్లు, లను ఎన్నుకున్నారు.

ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం



భిక్కనూరు : వ్యవసాయ మార్కెట్ కమిటీ భిక్కనూరు పాలకవర్గం ప్రమాణస్వీకారం ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ స్వామి, కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి తదితరులున్నారు. అలాగే జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్‌కు సోమవారం ఆహ్వాన పత్రంను అందజేశారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

ఊరచెరువు సర్వే రిపోర్ట్ ఇవ్వాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఊర చెరువుకు సంబంధించిన సర్వే రిపోర్ట్‌ను తమకివ్వాలని కోరుతూ సోమవారం నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లికి చెందిన పలువురు తహసబుల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. తమ ఊరచెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతుందని పలుమార్లు అధికారులతో పేర్కొనగా గత మే నెలలో 22వ తేది నుండి 24వ తేది వరకు గ్రామస్తుల సమక్షంలో సర్వేయర్ అభిలాష్, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ మూడురోజులపాటు సర్వేచేసి పంచనామా చేశారన్నారు.

సంఘం సేవలు వినియోగించుకోవాలి



బిచ్కుంద(జుక్కల్) : రైతులు సహకారం సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని బిచ్కుంద చైర్మన్ నాల్చర్ బాలాజీ అన్నారు. సోమవారం సొసైటీ మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సీడ్స్ కంపెని శనగ విత్తనాలు రబీలో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. సంఘం వైస్ చైర్మన్ యాదవరావు, డెరెక్టర్లు, సీఈవో శ్రావణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

భిక్కనూరు మీదుగా బస్సులు నడిపించాలి



భిక్కనూరు : మండల కేంద్రం మీదుగా అన్ని ఆర్టీసీ బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా ప్రతినిధి గంగళ్ల రవీందర్ ప్రజావాణిలో ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ ప్రతినిధి కర్రోళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువు కబ్జా కాకుండా చూడాలి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండిమాసానిపేట శివారులో ఉన్న మొగుళ్ల చెరువు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం ఆర్డీవో మన్నె ప్రభాకర్‌కు వినతిపత్రం అందించారు. మొగుళ్ల చెరువు కబ్జాకు గురి కాకుండా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని వారు విన్నవించారు.

ఎంపీకి సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఎంపీ సురేశ్ షెట్కార్‌ను ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, వివిధ మండలాల ఎస్సీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో ముఖ్యం

మద్నూర్(జుక్కల్) : నిత్యం గ్రామాల నుంచి పట్టణాల వరకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో ముఖ్యమని వారు లేకుండా పరిశుభ్రత అడ్రస్ ఉండదని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మద్నూర్‌లో ర్యాలీ నిర్వహించి కార్మికులపై పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు హాజరై మాట్లాడారు. ప్రతిరోజు గ్రామంలోని అన్ని విధుల్లో వేకువజామున నుంచి పారిశుధ్య పనులు చేపట్టి రోడ్లన్ని అందంగా తీర్చిదిద్దుతారన్నారు. అనంతరం బాన్సువాడ డీఎల్‌పీవో నాగరాజు మాట్లాడుతూ నియోజికవర్గంలోని పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీపర్పస్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికులను సన్మానించారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణీ, పార్టీ మండల అధ్యక్షుడు సాయిలు, వైద్యురాలు శ్రీలేఖ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

యువసేన యూత్ కార్యవర్గం



రామారెడ్డి : మండల కేంద్రంలోని యువసేన యూత్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని యూత్ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బండకింది రమేశ్, అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్ (డిష్), ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, క్యాషియర్ కాటం రమేశ్, కార్యదర్శి ఒంటరి నర్సారెడ్డి, సహాయ కార్యదర్శి పూర్ణచందర్‌ను ఎన్నుకున్నారు.

సంక్షిప్తం

ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలి

మద్నూర్(జుక్కల్) : మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ నియోజికవర్గాలకు శాసన మండలి సభ్యుల ఎన్నికల కోసం ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ముజీబ్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు నమోదు ఉంటుందన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ మేళా



భిక్కనూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సైన్స్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాజ్‌గంగారెడ్డి మాట్లాడుతూ భిక్కనూరు ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ప్రదర్శనల్లో జిల్లాస్థాయిలో అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనాథ్, సైన్స్ టీచర్లు తమ్మళి రాజు, సరిత, ప్రసన్న తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు



నిజాంసాగర్(జుక్కల్) : వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అచ్చంపేట సొసైటీ చైర్మన్ కయ్యం నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సొసైటీ పరిధిలో 11 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో సంగమేశ్వర్‌గౌడ్ ఉన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు నిల్

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రహీమొద్దీన్ తెలిపారు.

కేశయ్య సేవలు మరువలేనివి



కామారెడ్డి క్రైం : పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ కేశయ్య సేవలు మరువలేనివని ఎస్పీ సింధు శర్మ అన్నారు. ఉమ్మడ జిల్లాల ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లలో సుమారు 34 ఏళ్లు విధులు నిర్వర్తించి హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందిన కేశయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. ఏఎస్పీ నరసింహా రెడ్డి, ఎస్‌బీ సీఐ జార్జ్, రిజర్వ్ సీఐలు నవీన్ సంతోష్ కుమార్ తదితరులున్నారు.

మైలారం సొసైటీలో మహాజన సభ

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మైలారంలో ఉన్న సొసైటీలో సోమవారం మహాజన సభ నిర్వహించారు. రైతులు సొసైటీ డైరెక్టర్ల ఎదుట సొసైటీ లావాదేవీలను సీఈవో నరేందర్ చదివారు. ఇన్‌చార్జి చైర్మన్ హన్మంత్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేయాలన్నారు. డైరెక్టర్లు మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.